# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం | 13 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8




## ఓటు హక్కు విలువైనది : కలెక్టర్ గౌతమ్



**ఖమ్మం, సెప్టెంబర్ 12(మనం బ్యూరో) :** ప్రజాస్వామ్యంలో పవిత్రమైనది, ఎంతో విలువైనది ఓటు హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ వి.పి. గౌతమ్ కోరారు. మంగళవారం ఎస్ఆర్‌బిజీఎన్ఆర్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం స్పెషల్ సమ్మరి రివిజన్ జరుగుతున్నట్లు, ఈ నెల 19 వరకు ఓటు హక్కును దరఖాస్తుకు అవకాశం ఉన్నట్లు ఆయన అన్నారు. ఇంకనూ ఓటరుగా నమోదు కాని వారుంటే, వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు తమ మొబైల్ లో ఓటర్ హెల్ప్ లైన్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఇదివరకు నమోదై, ఓటు హక్కు పొందిన వారు తమ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోవాలనిసూచించారు. దరఖాస్తు ఫారాలు కళాశాలల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా, అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

# విజయభేరి సభకు భారీగా తరలి రావాలి

- 17న ఐదు గ్యారెంటీ కార్డుల ప్రకటన చేయ నున్న సోనియా
- జనసమీకరణకు బూత్ లెవల్‌లో సమావేశాలు
- కాంగ్రెస్ శ్రేణులకు సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క దిశానిర్దేశం
- కాంగ్రెస్ సమావేశంలో గందరగోళం...రసాభాస




**ఖమ్మం, సెప్టెంబర్ 12(మనం బ్యూరో) :** తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన అధినేత్రి సోనియా గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యే విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు కదిలి రావాలని సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క కోరారు. రాష్ట్ర ప్రజల స్థితిగతులు మార్చే విధంగా, భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా హైదరాబాదులో నిర్వహించే విజయభేరి బహిరంగ సభలో సోనియా గాంధీ ఐదు గ్యారెంటీ కార్డు ప్రకటనలు చేస్తారుని, ఈ సభ విజయవంతం కోసం జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఊరూరా, బూత్ ల వారిగా సమావేశాలు నిర్వహించి ప్రజలు తరలి వచ్చేలా చూడాలన్నారు. ఖమ్మంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విజయభేరి సభ విజయ వంతం కోసం జరిగిన సన్నాహాక సమావే శంలో భట్టి ప్రసంగించారు. మంగళవారం నుండి ఈ నెల 15వ తేదీ వరకు బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు చేసిన తప్పిదాలు, వైఫల్యాలు, సంపద లూటీ, ఆర్థిక దోపిడీ, ప్రజలు పడుతున్న ఇబ్బందులను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా చార్జీషీట్ వేయాలన్నారు. ఈ నెల 17న విజయభేరి బహిరంగ సభలో సోనియా గాంధీ ప్రకటించే గ్యారెంటీ కార్డు ప్రకటనలను, 18న సిడబ్ల్యుసి సభ్యులతో కలిసి గడప గడపకు వెళ్లి గ్యారంటీ కార్డులు పంపిణీ చేసి ప్రజలను 2లో..

## ప్రతి అంగన్వాడీ కేంద్రం తెరిచే ఉండాలి

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 12 (మనంప్రతినిధి) :** ప్రతి అంగన్వాడీ కేంద్రం తెరిచి ఉండాలని సేవలకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక మహిళా శిశుసంక్షేమ అధికారులకు సూచించారు . మంగళవారం అశ్వాపురం మండలం , అంబేద్కరనగర్లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు . అంగన్వాడీ కేంద్రం జంగిల్ ఉంది , దోమలు వ్యాప్తి జరిగే అవకాశం ఉందని , కేంద్రం ఇంత అపరిశుభ్రంగా ఉంటే చిన్నారులు ఎలా ఆరోగ్యంగా ఉంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు . కేంద్రంలో వర్షపు నీరు నిలుస్తున్నదని , మేరువు చేపించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు . కేంద్రం పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని , తక్షణమే పరిశుభ్రం చేపించాలని చెప్పారు . అశ్వాపురం మండలంలో ఉన్న 74 అంగన్వాడీ కేంద్రాలను ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పరిశుభ్రం చేపించి ఫోటోలతో సహా నివేదికలు అందచేయాలని ఆదేశించారు . కేంద్రం అపరిశుభ్రంగా ఉంటే అందుకు సిబ్బంది బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు . అంగన్వాడీ కేంద్రాలకు నిత్యావసర వస్తువులు సరఫరా , స్టాకు వివరాలను మహిళా సంక్షేమ అధికారిని అడిగి తెలుసుకున్నారు . స్టాకులో వ్యత్యాసాలు రాకుండా పకడ్బందిగా పర్యవేక్షణ చేయాలని , తేడా వస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . బాలింతలు , గర్భిణిలు , చిన్నారులకు ఇళ్లకు ఇచ్చే పౌష్టికాహారాలను పరిశీలించి పంపిణీ చేశారు . చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు అన్ని జాగ్రత్తలు పాటించాలని చెప్పారు . కేంద్రానికి సరఫరా అయిన కోడిగుడ్లును కలెక్టర్ పరిశీలించారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సులక్షణ , యంపిపి సుజాత , సర్పంచ్ శారద , మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత , డిఆర్డిఓ మధుసూదన్ రాజు , సిడిపిఓ సీత తదితరులు పాల్గొన్నారు .

## మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

### ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు : కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, సెప్టెంబర్ 12(మనం బ్యూరో) :** మహిళల ఆరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వారికి ప్రత్యేకంగా పలు వ్యాధులుపై అవగాహన కల్పించడంతో పాటు చికిత్సలు నిర్వహించేందుకు ప్రత్యేక ఆరోగ్య మహిళాకేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం స్థానిక పాత మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని బస్తీ దవాఖానాలో ఏర్పాటు చేసిన నూతన ఆరోగ్య మహిళ కేంద్రాన్ని కలెక్టర్, నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా మహిళ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేకంగా ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక ఓపీని ఏర్పాటు చేసి మహిళలకు సంబంధించి క్యాన్సర్ స్క్రీనింగ్, ఓరల్ కాన్సర్, బ్రెస్ట్ కాన్సర్, డయాగ్నోస్టిక్ , సూక్ష్మపోషక లోపాలు, మూత్ర నాళిక ఇన్ఫెక్షన్స్ , పిసివోడి, ఎస్ టిఐ, స్త్రీల శరీర బరువు నిర్వహణ తదితర మహిళల వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నట్లు ఆయన అన్నారు. మొదటి విడతగా మార్చి 8 మహిళా దినోత్సవం నాడు జిల్లాలో 6 ఆరోగ్య మహిళ కేంద్రాలు ఎం.వి. పాలెం, మంచుకొండ, వైరా, కామేపల్లి, చెన్నూరు, బోనకల్ లలో ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఇప్పటివరకు ఈ కేంద్రాలలో 5795 మంది నమోదై చికిత్స 2లో..

# మహిళలు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 12 (మనంప్రతినిధి) :** మహిళలు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమసమాజం ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు మొదటి దశలో మార్చి 8 వ తేదీన జిల్లాలో ఐదు ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేశామని , రెండవ విడత జిల్లాలో 9 మండలాల్లో ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు . మహిళలు ఆరోగ్య సమస్యలను బయటికి చెప్పుకోలేక ప్రమాదాలకు గురవుతున్నారని గమనించిన ప్రభుత్వం ప్రత్యేకంగా ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు . ఈ ఆరోగ్య మహిళా కేంద్రాల్లో ప్రతి మంగళవారం మహిళా వైద్యులచే ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు . ఈ ఆరోగ్యమహిళా కేంద్రాల్లో కిశోర బాలికల నుండి వయోవృద్ధుల వరకు క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి పరీక్షలతో పాటు థైరాయిడ్ , బిపి , రక్త హీనత వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు . టి హబ్ ద్వారా 134 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని , మహిళలు జాప్యం చేయక ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని చెప్పారు . మండల జనాభాలో 40 వేల మంది మహిళలున్నారని వారిలో 7 వేల మందికి పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నట్లు చెప్పారు . ప్రాథమిక దశలో వ్యాధిని గుర్తించడం వల్ల ప్రాణాపాయం నుండి బయటపడటానికి అవకాశం ఉంటుందని , ఏ మాత్రం ఆరోగ్యం సరిగా లేకపోయినా సమీపంలోని ఆరోగ్య మహిళా కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు . వ్యాధి నిర్ధారణ జరిగిన పక్షంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులతో పాటు హైదరాబాదులోని ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు . ఈ ఆరోగ్య కేంద్రాలు మహిళలకు చాలా ఉపయోగకరమని ఎలాంటి అడ్డంకులు , మొహమాటాలు పడకుండా నిరభ్యంతరంగా వైద్య పరీక్షలు చేపించుకోవాలని చెప్పారు . మహిళా ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించే వైద్య సేవలపై గ్రామాలు , వార్డుల్లో ప్రతి ఒక్కరికి తెలియచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు . అనంతరం ఆసుపత్రి పరిసరాలు పరిశీలించిన కలెక్టర్ నిర్వహణ తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సులక్షణ , యంపిపి సుజాత , సర్పంచ్ శారద జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష , డిఆర్డిఓ మధుసూదన్ రాజు , జిల్లా ఉపాధికల్పనాధికారి విజేత , మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి విజేత , ఉప వైద్యాధికారి డాక్టర్ రాజ్కుమార్ , వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన పాల్గొన్నారు .

# ఇరిగేషన్, ఇంజనీరింగ్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

## – డిఇ ఎఇలకు షోకాజ్ నోటీసులు : పనుల పర్యవేక్షణలో అలసత్వంపై చర్యలు

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 13 (మనంప్రతినిధి) :** నూరు శాతం పనులు జరిగినట్లు నివేదికలు ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అసంపూర్తిగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అశ్వాపురం మండలంలోని సీతారాంపురం ప్రాథమికోన్నత , ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మన ఊరు – మనబడి పనులు అసంపూర్తిగా ఉన్నా యని , తప్పుడు నివేదికలు ఇచ్చిన ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ డిఈ రమేష్కు , ఏఈ గణేష్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలని చెప్పారు . పనులు పర్యవేక్షణ చేయడమే కదా ఇంజనీరింగ్ అధికారుల పని అని , పూర్తిగా పనులు చేపించి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దాల్సింది పోయి సగం , సగం పనులు చేస్తే కాంట్రాక్టు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు . కలెక్టర్ వచ్చి పరిశీలించి చెప్తే తప్ప పనులు చేయరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మనబడి కార్యక్రమంలో పాఠశాలలకు నిర్దేశించిన విధంగా విద్యుద్దీకరణ , మంచినీటి సరఫరా చేయాలని అసంపూర్తిగా ఉంటే సహించనని హెచ్చరిస్తూ వారం రోజుల్లో అన్ని పనులు పూర్తి స్థాయిలో పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . పనులు పర్యవేక్షణ , ప్రగతిపై విద్యా , ఇంజనీరింగ్ ఏజన్సీలు సమీక్షలు నిర్వహించాలని , పనులను వేగవంతం చేయాలని సూచించారు . అంచనాలు మేరకు పనులు పూర్తి కావాలని . లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు . మరుగుదొడ్లు అసంపూర్తిగా ఉన్నాయి . ఎపుడో పురాతన కాలంలో నిర్మించినట్లుగా ఉన్నాయి , మంచినీటి సరఫరా పూర్తి చేయలేదని పనులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు . తరగతి గదుల్లో లైట్లు వెలగడం లేదని తక్షణమే లైట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు . పాఠశాల ప్రాంగణం మొత్తం పరిశీలించిన కలెక్టర్ తరగతి గదుల్లో అంచనాలు మేరకు ఫ్యాన్లు , లైట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు . విద్యాశాఖ అధికారులు , ఇంజనీరింగ్ అధికారులు చెప్పే లెక్కలకు పొంతన లేదని , పర్యవేక్షణ కొరవడిందని అసంతృప్తి వ్యక్తం చేశారు . పనులు పరిశీలన చేయకుండా ఎలా సంతకాలు పెట్టి నివేదికలు పంపారని , కలెక్టర్ వస్తున్నా ఏఈ ఎందుకు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు , మహిళా సంక్షేమ అధికారి విజేత , జడ్పిటిసి సులక్షణ , యంపిపి సుజాత , ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ , డిఈ రమేష్ , ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి , విద్యాశాఖ కో ఆర్డినేటర్ సైదులు తదితరులు పాల్గొన్నారు

# 52వ డివిజన్ లో గడపకు గడపకూ కాంగ్రెస్



**ఖమ్మం, సెప్టెంబర్ 12(మనం న్యూస్) :** గడప గడపకూ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని ఆ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు 52వ డివిజన్ లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. డివిజన్లోని ప్రతి గడపకు తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే సంక్షేమ పథకాలను కరపత్రాన్ని అందజేసి వివరించారు. వృద్ధులను, వికలాంగులను, మహిళలను, చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారం చేపట్టాక ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని రాబోవు మూడునెలల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.




# శ్రీ గణేష్ మండప విద్యుత్తు వినియోగ చార్జీలను పువ్వాడ ఫౌండేషన్ చెల్లిస్తుంది

## సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్

**ఖమ్మం, సెప్టెంబర్ 12(మనం న్యూస్):** ఖమ్మం నగరంలో ఏర్పాటుచేసిన శ్రీ గణేష్ మండపాల విద్యుత్ వినియోగచార్జీలను, మైక్ పర్మిషన్ రుసుమును పువ్వాడ ఫౌండేషన్ ద్వారా గౌరవ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ చెల్లిస్తారని సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం జరిగిన శ్రీ గణేష్ మండప నిర్వాహకుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో శ్రీ గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని వారు కోరారు. అదేవిధంగా ఏసిపి హరికృష్ణ మాట్లాడుతూ శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ఐకమత్యంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని ప్రతి ఒక్కరు విధిగా పరిమిషన్ తీసుకోవాలని వారు కోరారు . ఉత్సవ సమితి అధ్యక్షుడు వినోద్ లాహోటి మాట్లాడుతూ శ్రీ గణేష్ మండప నిర్వాహకులకు ప్రభుత్వానికి మధ్య వారధిలా స్తంభాద్రి ఉత్సవ సమితి బాధ్యతలు నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో విగ్నేషుని పూజించాలని వారి కోరారు . ఈ కార్యక్రమంలో సిఐలు స్వామి , కుమారస్వామి , సత్యనారాయణ, నాయకులు వెంపటి లక్ష్మీనారాయణ , గంట్యాల విద్యాసాగర్ , కీసర జైపాల్ రెడ్డి , కన్నం ప్రసన్న కృష్ణ , అల్లిక అంజయ్య , మూలగుండ్ల శ్రీహరి , పాలడుగు పాపారావు , వేల్పుల సుధాకర్ , ఈశ్వర్ ప్రగడ రామారావు , చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు .

# విజయభేరి సభకు భారీగా తరలి రావాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీలో మమేకం చేయాలలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తూ.చ తప్పకుండా హామీలను అమలు చేస్తామన్న భరోసా ప్రజలకు కల్పించాలన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు వేరు వేరు కాదని, రెండూ ఒకటేనని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ కు బీ టీం బిజెపి అని, బిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్టేనని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో తీసుకువచ్చిన అనేక బిల్లులకు బిఆర్ఎస్ ఎంపీలు ఓట్లు వేశారు. బిజెపిని సమర్థించిన బీఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్టుగానే అవుతుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చడం కోసం బిజెపి కుట్ర చేస్తోంద న్నారు. మతాల పేరిట విభజించి దేశ సంపద, వనరులను బహుళ జాతి కంపెనీలకు దోచిపెడుతోందన్నారు. ప్రమాదంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని బిజెపి, బిఆర్ఎస్ నుంచి కాపాడేది ఒక కాంగ్రెస్ పార్టీనేనన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పైన అక్రమ కేసు పెట్టి, జైలు శిక్ష పడేలా చేసి, పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయించి, నివాసం ఉంటున్న ఇల్లును ఖాళీ చేయించి గెంటి వేయించడం అందులో భాగమేనన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు సిద్ధాంత ప్రకారంగా ముందుకు వెళ్లాలని, వ్యక్తిగత కక్ష్య సాధింపులకు పాల్పడటం మంచిది కాదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక ఏఐసిసి, సిఈసి మార్గదర్శకాల ప్రకారం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలు ముందస్తుగా ప్రకటించడం వ్యూహాత్మకం కాదని, తెలంగాణలో దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిపక్షం, ప్రజాస్వామ్యం లేకుండా చేసిందన్నారు. ప్రభుత్వ వేధింపులు నిర్బంధాన్ని ఎదుర్కొంటూ కొద్ది మంది కాంగ్రెస్ ను కాపాడుతూ వచ్చారుని, కాంగ్రెస్ భావ జాలాన్ని ప్రచారం చేసి బ్రతికిస్తూ వచ్చే వారికి కాంగ్రెస్ పార్టీ తప్పనిసరిగా గుర్తిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీలు విహెచ్ హనుమంతరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పొదెం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

(మొదటి పేజీ తరువాయి)

పొందినట్లు తెలిపారు. వీరిలో 790 మందికి ఉన్నత ఆరోగ్య కేంద్రాలకు రెఫర్ చేసినట్లు పేర్కొన్నారు. రెండో విడతగా స్థానిక పాత మునిసిపల్ కార్పొరేషన్ లోని బస్తీ దవాఖాన, సుబ్లేడు, ముదిగొండ, నేలకొండపల్లి, వేంసూరు, లంకాసాగర్ లలో ఆరోగ్య మహిళా కేంద్రాలు ప్రారభించినట్లు ఆయన తెలిపారు. ప్రతీ మంగళవారం ప్రత్యేకంగా మహిళా విభాగంచే ప్రత్యేక డాక్టర్ లతో మహిళలకు పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ప్రోగ్రామ్ అధికారి డా. సైదులు, మెప్మా డిఎంసి సుజాత, వైద్యాధికారులు డా. సంధ్యారాణి, డా. రీతూ చౌదరి, డా. అవేంజిలిన, డా. లోహిత, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైరా గడ్డ మీద ఎగిరేది కాషాయ జెండానే

-- ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేశా
-- దరఖాస్తుదారులలో నేనే స్థానికుడిని
- ఆదివాసి బిడ్డకు అవకాశం కల్పించండి
-- విలేకరుల సమావేశంలో కల్తీ రాంప్రసాద్



**కారేపల్లి, సెప్టెంబర్12 (మనం న్యూస్):** రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో వైరాగడ్డ మీద ఎగిరేది కాషాయ జెండాయేనని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కారేపల్లి లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాంప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన భారతీయ జనతా పార్టీ తరపున వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని రాష్ట్ర పార్టీకి దరఖాస్తు అందజేశానన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో సైతం వైరా నియోజకవర్గ నుంచి నామినేషన్ వేసినా, పార్టీ నిర్ణయం ప్రకారం అప్పుడు పోటీ చేసిన అభ్యర్థికి మద్దతు తెలిపి ప్రచారం నిర్వహించానన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు విధిగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ మండలంలో భాజపాను బలోపేతం చేయడం కోసం మండల పార్టీ దిశా నిర్దేశంతో శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు. నా విధేయతను గమనించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వం జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందని ఆ పోటీలో మండల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 3500 ఓట్లతో తృతీయ స్థానంలో భాజపా అభ్యర్థిగా నిలిచాను అన్నారు. ఈ ఎన్నికలు పరిశీలిస్తే నా అభ్యర్థిత్వాన్ని మండల ప్రజలు, పార్టీ శ్రేణులు, ఆదివాసీలు ఏ విధంగా మద్దతు తెలిపారో అర్థం అవుతుందన్నారు. అనేక సందర్భాలలో ఆదివాసి సమస్యల పైన పోరాడి నిత్యం ప్రజా జీవితంలో ఉన్నానన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భాజాపాకు 3500 ఓట్లు రావడం కేవలం సింగరేణి మండలం లోని జరిగిందని రాబోయే ఎన్నికల్లో సైతం ఎమ్మెల్యేగా భాజపా అభ్యర్థి గెలుస్తాడనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. వైరా నియోజకవర్గానికి మొత్తం 14 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో తాను మాత్రమే స్థానికుడిగా ఉన్నానని అన్నారు. భాజపా అభ్యర్థిగా దరఖాస్తు చేసిన విషయం ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా తెలియడంతో అన్ని మండలాల్లో ఉన్న ప్రజలు, ఆదివాసీలు, పార్టీ శ్రేణులు మద్దతు తెలుపుతున్నారన్నారు. దరఖాస్తు సమర్పించేందుకు మండల, జిల్లా నాయకత్వం సైత్ మద్దతు తెలిపిందన్నారు. కేంద్ర కమిటీ సైతం వైరా నియోజకవర్గంలో గతంలో చేసిన సేవలను పరిగణలోకి తీసుకొని ప్రస్తుతం అభ్యర్థిత్వాన్ని పరిశీలించిందన్నారు. వైరా నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఖాయమని, అందులో గెలిచేది కాషాయ జెండా నేనని అన్నారు. స్థానికుడిగా ఉన్న తనకు ప్రజలందరూ మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కొండపల్లి ప్రదీప్, చిరునోముల రామారావు, మండల అధికార ప్రతినిధి తురక నారాయణ, ఉపాధ్యక్షులు ఈసం భాస్కర్, నాయకులు తాళ్లూరి రాంబాబు, చీమల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ బిల్లును ఆమోదింపచేయాలిః ఎంఆర్పిఎస్



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీల వర్గీకరణ బిల్లు ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ తిరుమలయపాలెం లోని అంబేద్కర్ సెంటర్ లో ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి చింతిరాల నాగభూషణం మాదిగ అధ్యక్షతన జరిగిన సభ లో ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పగిడిపల్లి బాబు మాదిగ, గొర్రెపాటి దరగయ్య, ఎస్ డి సైదాబీ, చింతిరాల వినయ్ కుమార్ ,పగిడిపల్లి కరుణ పంది వెంకయ్య, దాసరి రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం జాతీయ మహాసభల ప్రతినిధిగా బానోతు బాలాజీ



**ఏన్కూరు, సెప్టెంబర్ 12(మనం న్యూస్):** ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ 4వ జాతీయ మహాసభలు ఈ నెల 19 నుంచి 21 వరకు తమిళనాడు రాష్ట్రం, నమక్కల్ జిల్లా కేంద్రంలో జరగనున్నాయి. ఈ మహాసభలకు ఏన్కూరు మండలం, హిమామ్ నగర్ కు చెందిన తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు బాలాజీ ప్రతినిధిగా ఎంపికైనట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అనేక గిరిజన ఉద్యమాలు, పోడు భూముల పోరాటంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రంతో కలసి నాయకత్వం వహించారు. మండలంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారు. మహాసభలకు ప్రతినిధిగా ఎంపిక చేసిన సంఘం రాష్ట్ర కమిటీకి ఆయన అభినందనలు తెలియజేశారు. ప్రతినిధిగా ఎంపికైన బానోత్ బాలాజీతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యురాలు భూక్యా విజయ హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రతినిధులుగా వీరి ఎంపికపై వివిధ ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# శరవేగంగా పంచాయతీ భవన నిర్మాణ పనులు



**కల్లూరు సెప్టెంబర్ 11( మనం న్యూస్):** కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ నుండి హనుమతండా వేరేపడి గ్రామపంచాయతీగా ఏర్పడింది. దీంతో గ్రామపంచాయతీ పరిపాలనకి కొంత ఇబ్బంది ఎదుర్కోవాల్సిన పరిస్థితి. పంచాయతీ సిబ్బందికి ప్రత్యేకమైన పంచాయతీ భవనం లేనందువల్ల స్థానికంగా ఉన్న అంగన్వాడి సెంటర్లను, ప్రభుత్వ పాఠశాలను, కమ్యూనిటీ హాల్ లను పంచాయతీ కార్యాలయానికి వినియోగించుకోవడం జరిగింది. ఈ పరిస్థితుల్లో ఒక ప్రక్క పంచాయతీ కార్యక్రమాలతో పాఠశాలలో పిల్లలు, టీచర్లు కొంత అసౌకర్యానికి గురి అయినప్పటికీ సమన్వయంతో కార్యక్రమాలను కొనసాగించుకుంటూ వచ్చారు. ఏది ఏమైనా పరిపాలన సౌలభ్యానికి ప్రత్యేకమైన భవనం అవసరాన్ని గుర్తించి ఉపాధి హామీ పథకం ద్వారా 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనాలను ప్రభుత్వం మంజూరు చేయించడం జరిగింది. మంజూరు చేయించిందే తడవుగా గ్రామపంచాయతీ సర్పంచ్ లు నిర్మాణ పనులను శరవేగంగా కొనసాగిస్తున్నారు. హనుమతండా గ్రామసర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పంచాయతీ భవన నిర్మాణ పనులను చేయిస్తున్నారు. సకాలంలో నిర్మాణ పనులను పూర్తి చేసి పరిపాలన సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఉద్దేశంతోనే దగ్గరుండి పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. నిర్మాణ పనులు పూర్తయితే పంచాయతీ పనులలో ప్రజలకు అసౌకర్యం లేకుండా సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన తెలిపారు.

## ఆర్టీసీ కార్గో ప్రైవేట్ ఏజెన్సీ ప్రారంభం



**కల్లూరు టౌన్, సెప్టెంబర్ 12(మనం న్యూస్):** కల్లూరు బస్టాండ్ లో ఆర్టీసీ కార్గో ప్రైవేట్ ఏజెన్సీ సేవలను మంగళవారం మండల రైతుబంధు సమితి సభ్యులు లక్కినేని రఘు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మం రీజియన్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఆదేశానుసారం ఇప్పటివరకు ఆర్టీసీ ఆధ్వర్యంలో నడిచిన కార్గో సేవలను నేటి నుండి ప్రైవేటు ఏజెన్సీ ఆధ్వర్యంలో కస్టమర్లకు సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. కల్లూరు కార్గో పాయింట్ సమయములు ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు కార్గో సేవలు ఉంటాయని కస్టమర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా వివరించారు. కల్లూరులో ప్రైవేట్ ఏజెన్సీ కౌంటర్ ప్రారంభించడం తో మండల ప్రజలకు కార్గో సేవలు మరింత చేరువయ్యే అవకాశం ఉంటుందని లక్కినేని రఘు ఈ సందర్భంగా అన్నారు. మరిన్ని వివరాలకు 7283906209 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పేదకంటి రామకృష్ణ, సత్తుపల్లి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాషా, మధిర మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బివి రావు, ఆర్టీసీ సిబ్బంది ఆనందరావు, అనిల్, మారేశ్వర రావు లతోపాటు బొప్పన రామారావులు పాల్గొన్నారు

## ఖాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన మద్ది శ్రీనివాస్ రెడ్డి



**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** ఈనెల 17వ తారీఖున , హైదరాబాదులో జరగబోవు కాంగ్రెస్ పార్టీ విజయభేరి విజయవంతం కోసం మంగళవారం ఖమ్మంలో నిర్వహించిన సమావేశానికి హాజరైె ఏఐసిసి నాయకులు, ఖమ్మం పార్లమెంట్ ఇంఛార్జి అరిఫ్ నసీం ఖాన్ను టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడి మర్యాదపూర్వకంగా కలిశారు. పాలేరు నియోజకవర్గం లోని పరిస్థితులను వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో శ్రీనివాసరెడ్డి పాల్గొన్నార

## తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు ఆవల రాంబాబు కి సన్మానం



**మధిర, సెప్టెంబర్ 12(మనం న్యూస్):** మధిర మండలం దేశినేనిపాలెం గ్రామానికి చెందిన ఆవల రాంబాబు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు తీసుకున్న సందర్భంగా మంగళవారం ఖమ్మం గ్రేస్ కాలేజీ నందు జరుగుచున్న గణితం ఉపాధ్యాయుల ఉన్నతి శిక్షణ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి వ్యక్తి, మృధుస్వభావి అయినటువంటి రాంబాబు మన ఖమ్మం జిల్లా నుంచి ఒక్కరు మాత్రమే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు తీసుకోవటం, అందులో మన గణిత ఉపాధ్యాయుడుగా మనం గర్వపడాలని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా గణితా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాయికి కన్నీటి వీడ్కోలు

- నివాళ్లర్పించిన కూనంనేని, సాబీర్ పాషా, రావులపల్లి
- భౌతికకాయాన్ని సందర్శించిన కాంగ్రెస్, బిఆర్ఎస్ , సిపిఎం, టిడిపి శ్రేణులు
- అశృనయనాల నడుమ అంతిమ యాత్ర



**భద్రాచలం, సెప్టెంబర్ 12( మనం న్యూస్) :** సిపిఐ నాయకుడు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బిల్లా సాయికుమార్ కు మంగళవారం కన్నీటి తుది వీడ్కోలు పలికారు. ఆరోగ్య పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందిన విషయం విధితమే. ఆయన మృతదేహాన్ని భద్రాచలంలోని కొత్తకాలనీలో గల స్వగృహంలో ఉంచారు. సాయి మరణ వార్త తెలుసుకున్న పలువురు తండోపతండాలుగా తరలివచ్చి పార్థివదేహంపై పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సాయి భౌతికఖాయాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి, పూల మాలలు వేసి జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చిన్నతనం లోనే మృతి చెందడం బాధాకరమని అన్నారు. సిపిఐలో చురుకైనా నాయకునిగా ఉంటూ అందరి మన్ననలు పొందాడని, సమస్యలపై తనదైన రీతిలో స్పందించి పరిష్కారానికి మార్గాలు చూపేవాడని తెలిపారు. సిపిఐ ఓ కమ్యూనిస్టు యోధున్ని కోల్పోయిందని, ఆ లోటు ఎవ్వరూ తీర్చలేనిదని చెప్పారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని, సాయి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్ధి దశ నుండి ఏఐఎస్ఎఫ్ లో చురుకైన పాత్ర పోషించి యువజన నాయకునిగా ఎదిగి యువజన సమస్యల పరిష్కారానికి బలమైన పోరాటాలు చేశాడని చెప్పారు. ఆ తర్వాత ఏఐటియూసీ జిల్లా కార్యదర్శిగా కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, అనేక సమ్మెల్లో, ధర్నాల్లో ముందుండి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నినదించారని చెప్పారు. మంచి నాయకున్ని పార్టీకోల్పోయిందని, సాయిలా పార్టీ కోసం పరితపించే వారు, సమస్యలపై చరుకుగా స్పందించే వారు దొరకడం కష్టమని, ఈ నష్టాన్ని ఎవ్వరూ పూడ్చలేనిదని తెలిపారు. రాబోయే రోజుల్లో సాయి ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**పలువురి నివాళి :**

బిల్లా సాయికుమార్ మరణ వార్త తెలుసుకున్న పలువురు ఆయన భౌతక ఖాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య సాయి నివాస గృహానికి చేరుకుని మృతదేహం పై పుష్పగుచ్చాలను ఉంచి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను భద్రాచలం వచ్చిన కొత్తలో సిపిఐ యువకుల్లో సాయితో సన్నిత సంబంధం ఉండేదని, గత ఎన్నికల్లో తనతో కలిసి ప్రయాణం చేసినట్లు చెప్పారు. చురుకైన యువకున్ని కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటని, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు డా.తెల్లం వెంకట్రావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల్ల తిరుపతి రావు తదితరులు సాయి మృతదేహం వద్ద నివాళ్లర్పించారు. చురుకైన కమ్యూనిస్టు నాయకుడు మృతి చెందడం బాధాకరమన్నారు. సిపిఎం నాయకులు నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, ఎంబి నర్సారెడ్డి, గడ్డం స్వామి, వైవి రామారావు, కె. బ్రహ్మాచారి, బండారు శరత్ బాబు, దుర్గా తదితరులు సాయి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కమ్యూనిస్టు పార్టీకి సాయిలేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని, భద్రాచలం ఏజెన్సీలో సాయికంటూ ఓ గుర్తింపు ఉందని అన్నారు. ఆయన కుటుంబాన్ని ఓదార్చి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం టిడిపి నాయకులు ఎస్కే అజీం సాయితో ఉన్న అనుబంధాని గుర్తు చేసుకున్నారు.

**అంతిమయాత్ర –** బిల్లా సాయికుమార్ అంతిమయాత్ర అశృనయనాల మధ్య సాగింది. ఎర్రజెండాలను మృతదేహంపై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. ఆయన నివాస గృహం నుండి ప్రారంభమైన తుదియాత్ర ఇండస్ట్రీయల్ ఏరియా మీదుగా కొత్తమార్కెట్, అంబేద్కర్ సెంటర్, సినిమాహాల్ సెంటర్ నుండి స్మశాన వాటిక వరకు సాగింది. ఈ అంతిమ యాత్రకు స్నేహితులు, అభిమానులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, సన్నిహితులు వేలాదిగా తరలివచ్చారు.

## చంద్రబాబుపై కేసులను నిరసిస్తూ దీక్షలు



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ టిడిపి, టిఎన్టియుసి ఆధ్వర్యంలో సారపాకలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు , పినపాక నియోజకవర్గ నాయకులు వట్టం నారాయణ దొర బూర్గంపహాడ్ తెలుగుదేశం అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు ,ఐటిసి టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్, గల్లా నాగభూషయ్య, నెట్టెం భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటు రంగారావు మాట్లాడుతూ జగన్ తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. సారపాక ప్రధాన కూడలిలో ప్రారంభించిన దీక్షల్లో కాకర్ల సత్యనారాయణ, గల్లా నాగభూషయ్య, కన్నెదారి రమేష్ సిహెచ్ వెంకటేశ్వర్లు, బత్తుల నాగేశ్వరరావు, మాదినేని నాగేశ్వరరావు, కట్ల శ్రీనివాసరావు, కుందేటి శ్రీనివాసరావు, నిమ్మల నరసింహారావు, తోట శివయ్య, దీక్షల్లో కూర్చోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,టిఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు.

## ఆంగ్ల ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాన్ని పెంచుకోవాలి

జిల్లా ఆంగ్ల రిసోర్స్ పర్సన్, ఆంగ్ల ఉపాధ్యాయులు షేక్ మీరా హుస్సేన్



**మణుగూరు, సెప్టెంబర్ 12 (మనం న్యూస్) :** ఆంగ్ల ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాల్ని పెంచుకుంటే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించవచ్చు అని, జిల్లా పరిషత్ కో ఎడ్యుకేషన్ ఉన్నత పాఠశాల మణుగూరు పాఠశాలలో కోర్స్ డైరెక్టర్ పటేల్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో హై స్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉన్నతి మూడు రోజుల వృత్యాంతర శిక్షణ కార్యక్రమంలో నాలుగు మండలాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉద్దేశించి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతి శిక్షణా కార్యక్రమంలో మూడు రోజులపాటు ఉపాధ్యాయులు బోధనలో మెలకువలను నేర్చుకోవడం వలన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించగలుగుతామన్నారు. టీచర్స్ తమ వృత్తిపరమైన అభివృద్ధి కోసం యాక్షన్ రీసెర్చ్ పేపర్ ప్రజెంటేషన్, ఆన్లైన్ క్విజ్ కార్యక్రమాలు, డిబేట్స్ వంటి కార్యక్రమాలలో పాల్గొనడం వలన ఆంగ్లైన పుణ్యాలను పెంచుకోగలుగుతామన్నారు. మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా టీచర్స్ బోధనలో టెక్నాలజీ ఐ సి టి, బోధనోపకరణాలను ఉపయోగిస్తూ అప్డేట్ కావాలన్నారు. మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో రెండవ రోజు ఉపాధ్యాయులకు బోధనలో మెలకువలు, మోడల్ డెమోన్స్ట్రేషన్ క్లాసెస్ నిర్వహించారు శిక్షణ కేంద్రంలో ఆంగ్ల మరియు తెలుగు సబ్జెక్టులకు శిక్షణ అందించుచున్నారు . కార్యక్రమంలో జిల్లా ఆంగ్ల రిసోర్స్ పర్సన్స్ షేక్ మీరా హుస్సేన్ పి సత్యనారాయణ, తెలుగు రిసోర్స్ పర్సన్స్ జయరాజు, భాస్కర్ మరియు మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం నాలుగు మండలాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## అంగన్వాడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**మధిర, సెప్టెంబర్12(మనం న్యూస్):** అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, సిఐటియు, ఎఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మధిర ప్రాజెక్టు నందు మంగళవారం సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, ఏఐటీయూసీరాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్ల పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అంగన్వాడి ఉద్యోగులచే మెయిన్ రోడ్డు వద్ద మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీసీ నాయకులు అంగన్వాడి టీచర్లు మినీ వర్కర్స్ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన జెడ్పీటీసీ



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండలంలో బాధితుల ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీ లత మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాళ్లగొమ్మూరు కి చెందిన లక్ష్మిరెడ్డి కి 31.500/–, షేక్ ఉస్మాన్ కి 60,000/– వేలు, చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలతమండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము లక్ష్మి చైతన్య రెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు బెల్లంకొండ రామారావు, బిట్ర సాయిబాబు, రెడ్డి పోగు రవి, పంగి సురేష్, ఈశ్వర్, గ్రామపెద్దలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామనబోయిన శ్రీనన్న సంతాప సభ



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు రామనమైన శీనన్న సంతాప సభ నేడు తన స్వగ్రామం పిండిప్రోలు లో నిర్వహిస్తున్నామని సంతాప సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అన్నారుఈరోజు తిప్పారెడ్డి గూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీలో వారుమాట్లాడుతూ శీనన్న లేని లోటు కుటుంబానికి, పార్టీకి ఏఐకేఎంఎస్ కి తీరని లోటు అని అన్నారు. బుధవారం జరగబోయే సంతాప సభ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు

# దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**చర్ల , సెప్టెంబర్ 12( మనం న్యూస్)ః** ఆడపిల్లలు సమాజంలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని ధైర్యంగా ముందుకు సాగి ఉన్నత స్థానాలకు చేరాలని దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ అన్నారు. గురువారం చర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దిశ ఫౌండర్ బి.వి.రాజు ఆదేశాలతో కళాశాల ప్రిన్సిపల్ బండి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మహిళా చట్టాలపై అవగాహన సదస్సులో పాల్గొన్న మద్దెల.అన్నపూర్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై బాలికలపై అఘాయిత్యాలు ఆకృత్యాలు పెరిగిపోతున్నాయని మహిళా చట్టాలను ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. ఆడపిల్లలు ప్రతికూల పరిస్థితుల్లో కూడా ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శెట్టి ప్రసాద్,అమృతరావు, దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పూజల లక్ష్మి,, జిల్లా జాయింట్ సెక్రెటరీ మాలతి, స్పోక్స్ పర్సన్ శారద, జిల్లా కమిటీ సభ్యులు నాగమణి,మంగ,చర్ల మండల కమిటీ అధ్యక్ష్య కార్యదర్శి లు వాడపల్లి శిరీష, బొబ్బిలిపాటి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

**తహసిల్దార్ ను కలసిన దిశ కమిటీ సభ్యులు**

దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ కమిటీ చర్ల మండల అధ్యక్ష కార్యదర్శులు శిరీష, సావిత్రిల నేతృత్వంలో జిల్లా కమిటీ సభ్యులు చర్ల తహసిల్దార్ రంగు రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ



సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మహిళలకు సహాయపడే దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ కు తమ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

# అంగన్వాడి సమ్మెపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండించాలి

**.. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మచారి**

**చర్ల, సెప్టెంబర్ 12 (మనం న్యూస్) ః** చర్ల మండలంలోని రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు మినీ టీచర్లు నిర్వహిస్తున్న సమ్మెపై ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా నిర్బంధాన్ని ప్రయోగించటాన్ని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి తీవ్రంగా ఖండించారు. అంగన్వాడి సమ్మెపై ప్రభుత్వ దౌర్జన్య కాండను నిరసిస్తూ చర్ల మండల కేంద్రంలో రాస్తారోకో ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి మాట్లాడారు. దౌర్జన్యంగా అధికారులు తాళాలు పగలగొట్టి అంగన్వాడీ కేంద్రాలను స్వాధీన పరుచుకునే చర్యలను సిఐటియు తప్పు పట్టింది. చట్టబద్ధంగా జరుగుతున్న సమ్మెపై ప్రభుత్వం దౌర్జన్యకాండకు పూనుకోవటం హేయమైన చర్యగా సిఐటియు పేర్కొన్నది. ఈ



కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం విజయశీల సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కమల మనోహరి పాలెం నాగమణి సావిత్రి అనసూర్య ఇర్పా సత్యవతి కృష్ణవేణి అనురాధ రాధ రాణి శమంతకమణి స్వరూప భానుమతి నాగమణి చిలకమ్మా విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# గాలి కుంటు టీకాలపై అవగాహన



**దమ్మపేట, సెప్టెంబర్ 12(మనం న్యూస్) ః**

దమ్మపేట మండలంలోని గణేష్ పాడు, నాగుపల్లిలో గ్రామము లలో గాలికుంటు టీకాల కార్యక్రమం పై అవగాహన సదస్సును మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఏడో తారీఖు నుంచి సెప్టెంబర్ ఆరు వరకు మండలంలో జరిగిన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల మీద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. 26 పశువుల నుంచి రక్త నమూనాలను సేకరించామని, ఈ రక్త మూలాల నుంచి వ్యాధి నిరోధక శక్తిని అంచనా వేయడం జరుగుతుంది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డయాగ్నొస్టిక్ లాబ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ అరుణ మరియు ట్రైనింగ్ డాక్టర్స్ మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి

**....టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హాతిరామ్**

**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 12 (మనం న్యూస్)ః**



రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష అభియాన్ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగులందరినీ విద్య శాఖలో విలీనం చేసి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అన్ని విద్యార్హతలు ఉన్నప్పటికీ కాంట్రాక్టు ఉద్యోగులుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాల పోషణ సాగిస్తూ వస్తున్నామని, ఎప్పటికైనా ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఎదురు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ నుంచి ఎటువంటి హామీ లేకపోవడంతో గత 11 రోజులుగా అన్ని జిల్లాల కలెక్టరేట్ ముందు రీలే నిరసన దీక్షలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖల విలీనం చేస్తూ ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ చేయాలని ప్రతి ఉద్యోగికి జీవిత బీమా, ఆరోగ్య బీమా వర్తింపజేస్తూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, మహిళా ఉద్యోగినులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మహిళల సంపూర్ణ ఆరోగ్య సాధికారత కోసమే ఆరోగ్య లక్ష్మి ః ఎంపీపీ



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 12 (మనం న్యూస్)ః** తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంపూర్ణ ఆరోగ్య సాధికారిక కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య లక్ష్మి నీ అమలు చేస్తుందని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ అన్నారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కేంద్రం అందుబాటులో ఉంటాయన్నారు. ఈ మేరకు మంగళవారము మండల పరిధిలోని సుబ్లేడు ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యం లక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ మండల పరిధిలోని మహిళలు ఈ అవకాశాన్ని ప్రతి మంగళవారము ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ చుంచు శ్రీనివాసు, ఎంపీఓ రాజేశ్వరి, వైద్యాధికారి వసుందర, స్థానిక సర్పంచ్ సంజీవయ్య ఆశ కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచాలి...

**డ్రైడే కార్యక్రమంలో ఎంపీడీవో షీలార్ సాహెబ్...**




**మధిర, సెప్టెంబర్ 12(మనం న్యూస్):** సీజనల్ వ్యాధులు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో గ్రామాలలోని ప్రతి వాడవాడనా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మధిర ఎంపీడీవో సిలార్ సాహెబ్ సూచన చేశారు. మంగళవారం దెందుకూరు, నిదానపురం, మాటూరుపేట, మాటూరు, కాజీపురం, కృష్ణాపురం గ్రామాలలో డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో హెల్త్ సిబ్బందితో కలిసి గ్రామాలలోని ప్రతి ఇంటికి తిరుగుతూ మురుగునీరు నిర్వాలేకుండా ప్రతి ఒక్కరూ చూసుకోవాలని, గ్రామాలలో అవసరమైన వీధులలో బ్లీచింగ్, ఫాగింగ్ వంటివి పంచాయతీ సిబ్బంది తప్పనిసరిగా చేయ్యాలని దానివలన దోమలు నివారించవచ్చని దోమల వల్ల వచ్చే టైఫాయిడ్, మైలేరియా, డెంగ్యూ వంటి సీజన్ వ్యాధులు నిర్మూలించవచ్చని ఆయా గ్రామ ప్రజలకు సూచన చేశారుచేశారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామ సర్పంచులు, కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగాజ శ్రీవాణి పేరు ఖరారయ్యేనా..?

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్)ః**



పినపాక నియోజకవర్గం లో బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగ కాంతారావు పై పోటీ కి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గా మహిళ నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి నీ రంగం లోకి దించుతున్నట్టు సమాచారం. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అత్యంత విశ్వాస పాత్రుడు పాయం వెంకటేశ్వర్లు అయినప్పటికీ ,రెడ్డి సామాజిక వర్గం బయ్యారం మొండికుంట ,రెడ్డిపాలెం మోరంపల్లి బంజర అందరూ కూడా పోలెబోయిన శ్రీవాణి కి మద్దతుగా వుండటం ఆమెకు కలిసొచ్చే అంశంగా చెప్పుకోవాలి. ఈ నెల 17 వ తేదీన హైదరాబాద్ లో జరిగే భారీ బహిరంగ సభ తరువాత అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని కాంగ్రెస్

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

- గ్రామ గ్రామాన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించాలి.
- 16 న భక్త రామదాసు కళాక్షేత్రంలో వారోత్సవాల సభ
- జిల్లా నలుమూలల నుంచి జిల్లా కేంద్రానికి భారీ మోటార్ సైకిల్ ప్రదర్శన
- సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు




**ఖమ్మం, సెప్టెంబర్ 12(మనం న్యూస్) :** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్ లు అన్నారు. మంగళవారం నాడు ఖమ్మం సుందరయ్య భవనం నందు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గవీటి సరళ అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ పాలేరు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ప్రజా ఉద్యమాలలో ముందుకు సాగాలన్నారు. నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి రజాకారులకు ముచ్చెమటలు పట్టించి ''నీ బాంచన్ కాల్మొక్త దొర'' అనే బానిసత్వాన్ని ఎదిరించి ''బద్మాష్ నా కొడకా'' అంటూ తిరగబడిన గొప్ప వీరులను కన్న ప్రాంతం ఖమ్మం అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగు వేలమంది అమరులైనారని, 10 లక్షల ఎకరాల భూమిని పేదప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు. ఇంతటి చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి ముస్లింలకు జరిగిన చరిత్ర అంటూ పక్కదారి పట్టిస్తున్నారని సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని వారు అన్నారు. కాబట్టి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను గ్రామ గ్రామాన జరపాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈనెల 16వ తేదీన సాయంత్రం 5 గంటలకు భక్తరామదాసు కళాక్షేత్రంలో భారీ సభను నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. 16వ తారీకున ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి బైక్ ర్యాలీలు ఖమ్మం నగరానికి చేరుకుంటాయని తెలిపారు. కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ మండలాలకు చెందిన బైక్ ర్యాలీ వరంగల్ క్రాస్ రోడ్డు తమ్మినేని సుబ్బయ్య భవనం నుంచి ప్రారంభం అవుతుందని అక్కడి నుండి జలగం నగర్ కాల్వ ఒడ్డు రోడ్డు మీదగా భక్త రామదాసుకు చేరుకుంటుందని అన్నారు. వైరా రూరల్, వైరా టౌన్, కొణిజర్ల, ఖమ్మం అర్బన్, హావేలి, ఖమ్మం 2 టౌన్ మండలాల నుండి మోటార్ సైకిల్లు శ్రీశ్రీ విగ్రహం మీదుగా వైరా రోడ్డు కవర్ చేస్తూ సాగుతాయి అన్నారు. సింగరేణి కామేపల్లి రఘునాథపాలెం మండలాల నుండి ఇల్లెందు రోడ్డు మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ నుంచి బైపాస్ రోడ్డు మీదుగా ర్యాలీ వస్తుందని అన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ర్యాలీ మండల కేంద్రం నుంచి ఖమ్మం నగరానికి చేరుకుంటుందని అన్నారు. బోనకల్లు చింతకాని ఖమ్మం 1 టౌన్ మండలాలకు చెందిన వాహనాలు ముస్తఫా నగర్ చర్చి కాంపౌండ్ జడ్పీ సెంటర్ మీదగా వస్తాయని, ముదిగొండ ఖమ్మం 3 టౌన్ మండలాలకు చెందిన వాహనాలు ప్రకాష్ నగర్ శ్రీనివాస్నగర్ గాంధీచౌక్ లను కవర్ చేసుకుంటూ కళాక్షేత్రానికి చేరుకుంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్, కొమ్ము శీను, ఉరడి సుదర్శనరెడ్డి, ఎర్ర శ్రీనివాస్, ఎస్ నవీన్ రెడ్డి, కూసుమంచి నేలకొండపల్లి మండల కార్యదర్శులు రమణారెడ్డి, కె.వి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందాల కుమార్తె దీపిక విస్తృత పర్యటన



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 12(మనం న్యూస్):** పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కుమార్తె కందాల దీపిక మంగళవారం నేలకొండపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని నాచేపల్లి, మంగాపురంతండా, అప్పలనరసింహపురం, రాయగూడెం, బుద్ధారం, చెరువుమాదారం, భైరవునిపల్లి, మోటాపురం, ముజ్జుగూడెం, సదాశివపురం గ్రామాలలో ఇటీవల మరణించిన 33 బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఒక్కో కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. తొలుత మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్, పార్టీ మండల కార్యదర్శి ఎన్నబోయిన శ్రీను, సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, సర్పంచులు మందడి రాజేష్, భూక్య సుధాకర్, యాతాకుల లక్ష్మి, నంబూరి సత్యనారాయణ, వంగవీటి నాగేశ్వరరావు, మరికంటి రేణుబాబు, పెదపాక వెంకటేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాప్రమాణాల పెంపుదలకు కెరీర్ గైడెన్స్



**ఖమ్మం సెప్టెంబరు 12(మనం బ్యూరో):** ప్రభుత్వ గిరిజన పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు జిల్లాలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ ఆవరణలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ వెరిజన్ కంపెనీ నిర్మాణ్ సంస్థ రూపొందించిన మోబైల్ వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 వ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థుల వరకు కెరీర్ గైడెన్స్పై ప్రత్యేక అవగాహన కల్పించేందుకు వాహనం గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యాసంవత్సరం పూర్తయిన తరువాత ఎంచుకోవాల్సిన మార్గాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నిర్మాణ సంస్థ ఉచితంగా సైకోమెటిక్ టెస్ట్ కండక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ టెస్టో వారు ఎంచుకోవాల్సిన మార్గం సుగుమమవుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఏటిడిఓ తిరుమలరావు, సీనియర్ కౌన్సిలర్స్ కె.కలింగ, యం.సాయిబాబా, సిహెచ్.ఉదయ్కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల ధర్నాకు సంఘీభావం



**దమ్మపేట, సెప్టెంబర్ 12(మనం న్యూస్) :** దమ్మపేట తాసిల్దార్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు అశ్వరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు దమ్మపేట అశ్వరావుపేట మండల అధ్యక్షులు ఎండి వలీ పాషా నార్లపాటి శ్రీనివాసరావు కోపరేటివ్ డైరెక్టర్ కట్టం ఎర్రప్ప రైతు సంఘం అధ్యక్షులు గడ్డిపాటి సత్యం వార్డ్ మెంబర్ ఊకే కుమారి ఎస్సీ సెల్ అధ్యక్షులు కవులూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల యూనిఫాం టైలరింగ్ చార్జీలు నిమిత్తం లయన్స్ క్లబ్ ఆర్థిక సాయం



**భద్రాచలం, సెప్టెంబర్ 12( మనం న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం, లయన్స్ సమర్పణ క్లబ్ కొత్తగూడెం సహకారంతో భద్రాచలం పట్టణంలోని స్థానిక నన్నపనేని మోహన్ హై స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్ టైలరింగ్ చార్జెస్ కోసం 5,600 రూపాయలను వితరణగా అందించడం జరిగింది. స్కూల్ మౌలిక అవసరాల కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సమర్పణ కొత్తగూడెం అధ్యక్షులు నిట్ట సమాధానం, భద్రాచలం క్లబ్ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి, కార్యదర్శి గుండు శరత్, క్లబ్ సభ్యులు హెచ్ఎం బి రాజ్యలక్ష్మి, కుమారి,జి వెంకటేశ్వర్లు,లక్ష్మి తులసి, కే జయరాజు ,బిల్లిపల్లి రంగారెడ్డి,మంగ తయారు,జి భరత్ కుమార్ ,పంజా సునీల్ కాంత్,నరసింహ చారి, తన్నీరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమం విజయవంతం

### ...62 మంది మహిళలకు ఉచిత పరీక్షలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 12(మనం న్యూస్):** నేలకొండపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ వైద్యాధికారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమము విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ వజ్జా రమ్య జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరకంటి ధనలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. మహిళ ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ శ్రవణ్ కుమార్, మహిళా వైద్యురాలు డాక్టర్ నాగమణి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 18 ఏళ్లు పైబడిన ప్రతి స్త్రీని మంగళవారం ఆశ కార్యకర్త ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొత్తం 62 మంది మహిళలకు వైద్య పరీక్షలు చేయగా అనుమానిత అనారోగ్య కారణాలతో ఉన్న పది మందిని జిల్లా ప్రధాన ఆసుపత్రికి పంపించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ నాగమణి, డాక్టర్ నిరోషా, ఎంఎల్ హెచ్ పీస్ అనూష, ఉమామహేశ్వరి, సూపర్వైజర్స్ చంద్రశేఖరరావు, వీరన్న, తిరుమలమ్మ, కొండలరావు ఏఎన్ఎం యశోద, జ్యోతి, బివి రమణ, నాగమణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం చేయాలి : కలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్ 12(మనం బ్యూరో) :** జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం డిపిఆర్సీ భవన సమావేశ మందిరంలో అధికారులతో భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వివిధ ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నట్లు, వాటికి భూసేకరణ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనిజర్ల మండలం గుబ్బకుర్తిలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకుగాను 234.24 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందని, ఇప్పటి వరకు 113.25 ఎకరాల భూసేకరణ పూర్తయినట్లు ఆయన తెలిపారు. భూసేకరణ పూర్తయిన చోట పంటలు వేయకుండా అవగాహన కల్పించాలని, భూముల స్వాధీనం చేసుకోవాలని ఆయన అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే సిరిపురం-లక్ష్మీపురం హై లెవల్ వంతెన, ముజ్జుగూడెం రోడ్డు నిర్మాణానికి భూసేకరణ కు నిధులు జమచేయాలన్నారు. సింగరేణి మండలం అప్పాయిగూడెం వద్ద నాబార్డ్ గోడౌన్ల కు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. 3వ రైల్వే లైన్ కొరకు జిల్లాలో 141.23 ఎకరాల భూసేకరణ కుగాను 122.21 ఎకరాల భూసేకరణ పూర్తయినట్లు ఆయన తెలిపారు. గోవిందాపురం, ఖమ్మం, బురహాన్ పురం వద్ద కట్టడాల వాల్యుయేషన్ పూర్తిచేయాలని ఆయన అన్నారు. సింగరేణి మండలం గాంధీపురం రైల్వే స్టేషన్ విస్తరణకు ప్రిలిమినరి నోటిఫికేషన్ జారిచేసినట్లు, ప్రిలిమినరి డిక్లరేషన్ వెంటనే చేపట్టాలన్నారు. నేషనల్ హైవే ప్రాజెక్టుల్లో కట్టడాల వాల్యుయేషన్, నష్టపరిహారం చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం కు ప్రాధాన్యం ఉన్నచోట భూసేకరణ కు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలని, నిర్ణీత సమయంలో పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, కలెక్టరేట్ భూసేకరణ విభాగ పర్యవేక్షకులు రంజిత్, ఇర్రిగేషన్, నేషనల్ హైవే, రోడ్లు భవనాలు, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 15న టెట్ పరీక్ష : అదనపు కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబర్ 12(మనం బ్యూరో) :** జిల్లాలోని ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఈ నెల 15న, 2 సెషన్స్ లలో జరుగుతుందని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టెట్ పరీక్ష నిర్వహణపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టెట్ పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఖమ్మం నగరంలో ఉదయం సెషన్ పరీక్ష 54 కేంద్రాల్లో, మధ్యాహ్నం సెషన్ పరీక్ష 45 కేంద్రాల్లో జరుగుతుందని ఆయన అన్నారు. పరీక్ష నిర్వహణలో పాలుపంచుకునే రూట్ ఆఫీసర్స్ కు, చీఫ్ సూపరింటెండెంట్ లకు, డిపార్ట్మెంట్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికలు, పరీక్షలు అతి జాగ్రత్తగా నిర్వహించవలసిన బాధ్యతలని, పరీక్ష నిర్వహణలో పాలుపంచుకునే ప్రతి ఒక్కరు అత్యంత శ్రద్ధతో పగడ్బందీగా పరీక్ష నిర్వహణ జరపాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఒక్క నిమిషం నిబంధన అమలులో ఉన్నదని, ఎవరైనా అభ్యర్థులు డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ పై ఫోటో కానీ, సంతకం కానీ లేనట్లయితే గెజిటెడ్ అధికారి ధ్రువీకరణతో అనుమతించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ప్రభుత్వ పరీక్షల విభాగపు అదనపు సంచాలకులు ధన, రిసోర్స్ పర్సన్స్ నారాయణ, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజూ అంగన్వాడీ టీచర్స్ ఆయాల సమ్మె

**ఇల్లందు, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణ పరిధిలో అంగన్వాడి టీచర్స్ ఆయాలు మంగళవారం గోవింద్ సెంటర్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మంగళవారం శాంతియుత ర్యాలీని నిర్వహించామని వారు తెలిపారు. సోమవారం మొదటి రోజుగా ప్రారంభించిన సమ్మెలో భాగంగా రెండవ రోజు మంగళవారం సమ్మె శిబిరాన్ని సిఐటియు సీనియర్ నేత కూకట్ల శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఐ టి యు నేతలు అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ, ఏఐటీయూసీ నుండి దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, లుపాల్గొనివరాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు గత రెండు నెలలుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు అనేక సార్లు ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు చేసినా ఫలితం లేని కారణంగా గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మె కు దిగారని అన్నారు. మంగళవారం ప్రదర్శన చేసి అంబేత్కర్ విగ్రహానికి వినతి పత్రాన్నిసమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నేతలు కల్లెపల్లి మరియ, ఫాతిమా, చాట్ల రాంబాయి,నాగలక్ష్మి వసంత, బత్తుల దేవేంద్ర,కారం పద్మ సుజాత, వెంకట రమణ, యాకమ్మ, సోమ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు సరైన ఆరోగ్య సంరక్షణ సేవలు

### ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు



**ఇల్లందు, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** ఇల్లందు తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు సరైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుకు సమగ్ర మహిళ ఆరోగ్య పథకం రూపొందించబడినది. దీని ద్వారా సరైన స్క్రీనింగ్ వైద్య పరీక్షలు వ్యాధి నిర్ధారణ చికిత్స మందులు పంపిణీ ఫాలోఅప్ సేవలో అందించబడుతాయి. అన్ని వయసులో గల మహిళలకు 8 రకాల సర్వీస్ ప్యాకేజీలు అందుబాటులో ఈ పథకం ద్వారా అందించబడతాయి. అట్టి బృహత్తర కార్యక్రమాన్ని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు బస్తీ దవాఖాన నందు ఆరోగ్య మహిళ కేంద్రాన్ని నేడు ఇల్లందు మున్సిపల్ చైర్మన్. దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది ఆశా వర్కర్లు భారత రాష్ట్ర సమితి పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, మహిళా నాయకులు కొక్కు సరిత, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు ఆర్థిక సహాయం అందజేత



**కరకగూడెం,**

**సెప్టెంబర్ 12(మనం న్యూస్):** మండల పరిధిలోని మొగిలితోగు గ్రామానికి చెందిన చరప.రామయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ దశదినకర్మలకు 25 కేజీల బియ్యం మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ అధ్యక్షులు నాగబండి. వెంకటేశ్వర్లు, మహిళల అధ్యక్షురాలు చందా. వెంకట రత్తమ్మ, కొరగట్ల. విశ్వనాథం,రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎన్నిక ఏకగ్రీవం

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల మార్కెట్ యార్డులో బూర్గంపహాడ్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్, కమిటీ సభ్యుల ఎన్నిక కోసం బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గంపూడి కృష్ణారెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. బూర్గంపహాడ్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా రెండవసారి మంద నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా 20 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గంపూడి కృష్ణారెడ్డి మంద నాగరాజు భజన సతీష్ కైపు శ్రీనివాసరెడ్డి నాగ మురళి హుస్సేన్ దేగల ధర్మయ్య సత్తిపండు గుండె వెంకన్న చిప్ప రాజు లక్ష్మణ్ వీరభద్రం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పోలంపల్లి సైదులు మరణం పార్టీకి తీరని లోటు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 12(మనం న్యూస్) :** మండలంలోని బైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సానుభూతిపరుడు పోలంపల్లి సైదులు(50) మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటని పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి అన్నారు. గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సైదులు మంగళవారం మరణించారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న కె.వి రామిరెడ్డి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైదులు పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, నిబద్ధతతో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. అనునిత్యం పేదలను అంటిపెట్టుకొని ఎర్రజెండా భుజాన వేసుకొని కూలీ పోరాటాలలో, రైతాంగ పోరాటాలలో పాల్గొంటూ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి పెదపాక భాస్కరరావు, టిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, ప్రముఖ పాత్రికేయులు పోలంపల్లి నాగేశ్వరరావు, పెదపాక నారాయణ, పెదపాక మల్లేశ్వరరావు, పసుపులేటి నారాయణ, కాసాని వీరస్వామి, పెదపాక వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.



## ముత్తమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన సర్పంచ్

**కరకగూడెం :**కరకగూడెం మండలం చిరుమళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన సోమిడి ముత్తమ్మ భౌతిక కాయానికి స్థానిక సర్పంచ్ పాయం నరసింహారావు నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ ఉద్యమకారుడు బొమ్మెర రామ్మూర్తి, కంటి వైద్యాధికారి కండె దేవేందర్, మనం తెలుగు దినపత్రిక రిపోర్టర్ కరకగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఇల్లెందుల సురేష్ భౌతిక దేహానికి నివాళులర్పించారు. గత ఐదు రోజులుగా టైఫాయిడ్ జ్వరం రావడంతో గ్రామీణ వైద్యుని దగ్గర చికిత్స పూర్తి చేసుకున్నాక కడుపు నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది.



Follow : @Manamnews
బుధవారం | ఖమ్మం
13 | 09 | 2023
మనం

# మహబూబాబాద్

## ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనది

### కలెక్టర్ శశాంక




**మహబూబాబాద్, సెప్టెంబర్,12(మనం ప్రతినిధి):** యువత ఓటు హక్కు తోనే దేశ భవిష్యత్ ముడిపడి ఉంటుందనేది నమ్మలేని సత్యమని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని తొర్రూర్ రోడ్ లో ఉన్న మెడికల్ కళాశాలలో రాబోయే ఎన్నికలకు ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగంగా చేపట్టి ఓటు హక్కు విశిష్టతను యువత తెలిపేందుకు స్వీప్ కార్యకలాపాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భారత ఎన్నికల కమిషన్ ఓటుహక్కు పై ప్రధాన దృష్టి పెట్టడం, ఓటర్ల జాబితా ప్రక్షాళన చేపట్టి ఓటుహక్కు లేనివారు ఎవరూ ఉండరాదని, అదేవిధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయడంలో ప్రముఖ పాత్ర పోషించడమనేది సామాన్యమైన విషయం కాదన్నారు.దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉన్నదని గట్టి నమ్మకంతో ఓటు హక్కుకల్పించడంపై అనేక విధాలుగా ప్రచార కార్యక్రమాలను చేపట్టడమే గాక అది ప్రజల చేతిలో ఆయుధం లాంటిదని సమాజాన్ని నడిపించేందుకు నేతలను ఎన్నుకోవడం ప్రజాస్వామ్యంలో ఒక భాగమన్నారు.యువత ఆలోచన చేయాలని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఓటు హక్కు ఒక్కటే అతి ముఖ్యమైనదన్నారు. యువత శక్తి వృధా కాకుండా శక్తి వంతమైన వజ్రాయుధంలా ఉపయోగించుకోవాలన్నదే ప్రధాన ఉద్దేశమన్నారు.ఓటు వేసే విధానంలో ప్రజలలో నమ్మకాన్ని పెంచేందుకు ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్ లను ప్రవేశ పెట్టి సులభతరమైన విధానమే గాక సమయం వృధాకాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, జిల్లా హాస్పిటల్స్ సమన్వయ అధికారి శ్రీనివాస్, డి.సి.హెచ్.ఎస్.వెంకట రాములు, తహసీల్దార్ నరేష్ , మెడికల్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నిర్ధేశించిన గడువు లోగా మెడికల్ కళాశాల పనులు పూర్తిచేయాలి

మెడికల్ కళాశాల పనులు వేగవంతం గా చేపట్టాలని, పనులలో జాప్యం తగదని జిల్లా కలెక్టర్ శశాంక ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని తొర్రూర్ రోడ్ లో నిర్మితమవుతున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులను అదే విధంగా, హాస్పిటల్, హాస్టల్ నిర్మాణ పనులను సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులతో సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పనులు జాప్యం చేయడం తగదన్నారు. ఉన్నతాధికారులకు తెలియజేస్తూ చర్యలు తీసుకోవాలన్నారు.పనులు జాప్యం కాకుండా ఉండాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు.నవంబర్ మొదటి వారంలోగా పూర్తిచేసి అందజేయాలన్నారు.కలెక్టర్ వెంట కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, జిల్లా హాస్పిటల్స్ పర్యవేక్షకులు శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, డి.ఈ. శ్యామ్ సింగ్, టి.ఎస్.ఎమ్. ఐ.డి.సి. డీఈ శ్రీనివాస్, డి.సి.హెచ్.ఎస్. వెంకట రాములు, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



**మరిపెడ, సెప్టెంబరు 12(మనం న్యూస్):** అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలో రెండో రోజు తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె కు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 48 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వెట్టిచాకిరి చేస్తున్న ప్రభుత్వాలు వారిని నేటిగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం సిగ్గుసేట అన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని. కనీస వేతన చట్టాన్ని కూడా అమలు చేయకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ ఉద్యోగుల పట్ల చర్య జరపాలని డిమాండ్ చేశారు. లేనియెడల అంగన్వాడిల సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, సిఐటియు నాయకులు దుండి వీరన్న, నందిపాటి వెంకన్న, కొండ ఉప్పలయ్య,మండల అధ్యక్షురాలు మంద పుష్ప, ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల జ్యోతి, నాయకురాలు అనబత్తుల రేణుక, గుమ్మడి కళమ్మ, సింతోజ్ లక్ష్మి, ముదిరెడ్డి శ్రీలత, తదితరులు ఉన్నారు.

## మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి



**మరిపెడ, సెప్టెంబరు 12(మనం న్యూస్):** మరిపెడ మండలం, వీరారం గ్రామానికి చెందిన తాళ్ళ శశిరేఖ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మంగళవారం గ్రామానికి వెళ్లి శశిరేఖ మృతదేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఆయన వెంట మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు జర్పుల కాలు నాయక్, వీరారం సర్పంచ్ అజ్మీరా పద్మ హరి నాయక్, బీఆర్ ఎస్ నాయకులు, దుస్స నర్సయ్య, నారాయణ, మామిడాల మునేష్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ మహోత్సవం



**తొర్రూర్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** నెల్లికుదురు మండలం , ఆలేరు గ్రామానికి చెందిన, శ్రీ రాం ప్రసాద్ ప్రియాంకల, పుత్రిక, చిరంజీవి పవిత్రకు, నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ మహోత్సవాన్ని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా హాజరైన మహబూబాబాద్ శాసనసభ్యులు ఎమ్మెల్యే శంకర్ నాయక్ చిరంజీవి పవిత్రను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పవిత్ర, తల్లిదండ్రులతోపాటు, నానమ్మ లక్ష్మి, భాస్కర్, బాబాయ్ నవీన్, దీప దంపతులతో పాటు, పవిత్ర మేనత్త, అడ్డగుడి అనిత శివప్రసాద్, అమ్మమ్మ తాతయ్యలు సదాశివుడు రాణమ్మ, మేనమామ విక్రం సౌజన్య, రాజేష్, కొండ్లె వెంకన్న, నాగన్న , ఉమా మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షతన మంగళపల్లి హుస్సేన్, శ్యామకూరి నరేందర్, మాధవి, సరిత, నవ్య, అడ్డగుడి సుమన్ శ్రీ, శ్రీరామ్ మాన్విక, యగ్నేష్, అర్జిత్ నందన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది...

## గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామికి సన్మానం



**గూడూరు, సెప్టెంబర్ 12(మనం న్యూస్) :** గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన కత్తి స్వామికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మండల కమిటీ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్సీ సెల్ కందిక శంకర్, ఎస్టీ సెల్ గుగులోత్ బాలు నాయక్, బీసీ సెల్ యాకయ్య, మైనార్టీ సెల్ సయ్యద్ హుస్సేన్, కిసాన్ సెల్ తండ యాకాంబ్రం, భూక్య కిషన్ ఎన్నికైనట్లు మండల అధ్యక్షులురమేష్ నాయక్ ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న జరిగే హైదరాబాద్, తుక్కు గూడలో జరిగే కాంగ్రెస్ విజయభేరి సభకు భారీగా తరలి రావాలని కోరారు. సన్మానించినవారిలో గూడూరు మండల పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, కన్నెబోయిన వెంకన్న, రాసమళ్ళ రాములు, కుండే కుమారస్వామి, సూర గంగయ్య, టౌన్ అధ్యక్షుడు రసూల్, సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, అనుబంధ సంఘ మండల అధ్యక్షులు గుగులోత్ బాలునాయక్, తండ యాకాంబ్రం, సయ్యద్ పాషా, గూడూరు ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్, గూడూరు వార్డు సభ్యులు వాంకుడోతు కొమ్మాలు, యాకయ్య, యాదగిరి, అంకుస్, హుస్సేన్ పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు సూర శ్రీను, తంగెళ్ళపల్లి కృష్ణ, బాణోత్ హరి నాయక్, నాగరాజు, శాజహన్ తదితరులు పాల్గొన్నారు.

## భూపతి పేటలో రుణాలపై అవగాహన సదస్సు



**గూడూరు, సెప్టెంబర్ 12(మనం న్యూస్):** గూడూరు మండలంలోని భూపతిపేట క్లస్టర్ పరిధిలోని సీతానగర్, చిన్నల్లాపూర్, వెంగంపేట, బిస్సకోబాల్ తండా గ్రామాలకు చెందిన రైతులకు రుణాలపై అవగాహన కల్పించినట్లు యూనియన్ బ్యాంక్ మేనేజర్ డి బన్సీలాల్ అన్నారు. మంగళవారం అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ 2018 డిసెంబర్ 11 వరకు రుణాలు పొందినటువంటి రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. క్లస్టర్ పరిధిలోని సుమారు 200 మంది రైతులు వ్యవసాయ రుణాలు కావాలని దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. వ్యవసాయ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల యొక్క దరఖాస్తులన్నిటిని పరిశీలించి బ్యాంకు నిబంధనలను అనుగుణంగా అర్హులైన రైతులందరికీ కూడా వ్యవసాయ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం బ్యాంకు ద్వారా అందించే వ్యవసాయ, వ్యవసాయేతర, గృహోపకరణాల రుణాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవితఅశోక్, బాలు నాయక్, భవానీవిష్ణు, పూజా రమేష్, ఎంపీటీసీ రమా మన్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి రాకేష్, ఐకెపి ఎపిఎం రవీందర్ బ్యాంక్ సిబ్బంది సాగర్, ఏఈఓ తో పాటు సిఎస్పీలు ఐకెపి వివోఏలుపాల్గొన్నారు.